అం కి త ము

## ఆచార్య శ్రీ శివ శంకరులకు

కావ్య సుమ మిచ్చి అర్చించు గాఢ వాంఛ
మున్ను నటరాజ రాజేశు నెన్ను కొంటి;
అవల మదిలోన మిము త్రిమూర్త్యాత్మకునిగ
పరమ మాహేశుగా నెంచి ఎలచినాడ

*

ఈ తొలిపూవు తావులు రుచించునె మీకని ఎన్నడేని న
త్యాతురత తపింప, హృదయాంబుజ పత్రమునందు నిల్పి నే
నాతత భక్తిభావమున నర్పణ చేయుట – నా విముక్తికై
ఈ తుపిత ప్రసూనము గ్రహింపుము దక్షిణగా గురూత్తమా !

*

ఒకపరి ఫాలనేత్ర మటు నుత్కట ఘోర మహాగ్ని పుంజమై
ఒకపరి శీతభాను విభవోజ్జ్వలతా సుషమా స్రవంతియై
తికమక పెట్టు తావక సుతీక్ష్ణ మనోజ్ఞ ముఖాంబు జోద్గత
ప్రకటిత భాషితమ్ము లెద భావన సేసెద జన్మ జన్మలన్

*

ఏ తొలి జన్మ నోమిటు ఫలించెనొ ఈ మహదాంధ్ర ధాత్రిపై
నే తనువున్ ధరించితిని ఈభవమందె – త్రిలింగ వీరగా
థాతతి బాడ నీ తెలుగు తల్లికి పుల్కల కాన్క వెట్టి, అ
జ్ఞాత భవ ప్రభావులు, రసార్ద్రి కగస్త్యులు మిమ్ముచేరగన్-

నాగమ్మ : మొదట్లో మోసం చేసి అర్ధరాజ్యం పుచ్చుకు న్నారు. కోడి పందెంలో మోసానికి ప్రతిమోసం చేసి పుచ్చుకున్నాము. ఆమాటకు వస్తే అర్ధరాజ్యానికి వాళ్ళకు అధికారమే —

నలగామ : మా తండ్రి కడుపున పుట్టటమే అధికారము.

నాగమ్మ : ఈ రాజ్యం అనుగు రాజులుంగారికి ఎలా సంక్రమించిందో కొంచెం ఆలోచించండి.

నలగామ : మాతల్లి మైలమ మహాదేవులుంగారికి మామా తాతలు అరణంగా ఇచ్చారు.

నాగమ్మ : అయితే వాళ్లకు అధికారం లేదన్నమాటలో తప్పు లేదు గదా!

నలగామ : రాజ్యమంతా తల్లి గారి మూలంగా మా తండ్రి గారికి సంక్రమించింది. తండ్రి ఆస్తిని కొడుకులు సమానంగా పంచుకోటం రాజనీతి కాదేమోగాని సమంజసం గదా!

నాగమ్మ : అవును. మంచిదే.

అలరాజు : సంతోషము – సంతోషము.

నాగమ్మ : అయితే నరసింహరాజులుంగారికే కూడా మూడో వంతు పంచి పెట్ట వలసి వస్తుంది.

నరసింహ : ప్రభువువారు అలా చేయని అధర్మ పరులా మరి.

నలగామ : (సందేహంలో పడ్డట్టు) అలరాజూ! దీనికి ఆ బ్రహ్మన్న ఏం సమాధానం చెపుతాడు?

అలరాజు : బ్రహ్మన్న మంత్రుల వారికి సమాధానం లేక పో లేదు.

పరమేశ్వర కృపాకటాక్షం ప్రసరిస్తూ ఉన్నది. మహామంత్రిణి నాగాంబవారి మీద మహారాజులుం గారి మన్నన దినదిన ప్రవర్ధమాన మౌతూన్నది. అలరాజులుం గారు క్షేమంగా అత్తవారింటికి చేరారు. కన్నమా! నీమాటలు వీర పురుషోచితంగా విప్పి నొక్కి చెప్పావు.

కన్నమ : (ఉద్వేగంతో) చెప్పక తప్పింది కాదా ?

కొండుభట్టు : (బ్రహ్మన్నతో) ఈ ఫలకం మీద శ్రీముఖం చిత్తగించండి.

కొమ్మన్న : (ఆతురతతో అందుకొని) మహామంత్రీ!
(అనుజ్ఞకోసం వేచి ఉంటాడు)

బ్రహ్మన్న : ఆలశ్య మెందుకు ? కా నివ్వండి బావా ?

కొమ్మన్న : (ఫలక మందుకొని సభ నుద్దేశించి) సర్వలోకాశ్రయ, సమస్త భువనాశ్రయ, మహారాజాధిరాజ, సమస్త సామంత మణిగణ కోటీర పాటలీకృత పదాంభోజ శ్రీ శ్రీ మలిదేవ మహారాజుల వారి సన్నిధికి తను పాద పద్మారాధకుడు అనుంగు నలగాము నరాధముడు వ్రాయించుకున్న విన్నపం.

బ్రహ్మన్న : (పట్టరాని ఉద్వేగంతో) ఏదో ప్రళయ వార్త వినబోతున్నాము. చెన్న కేశవా ! చెన్న కేశవా !!

మలిదేవుడు : అవమానం ! అవమానం !!

కన్నమ : (కోపంతో కళ్ళెర్ర చేసి) ఇంతకంటే అవమానమా ?

బ్రహ్మన్న : (ప్రశాంత గంభీరముగా) శాంతించండి. చదవండి బావా !

కనులు కనుల గలసి కాటుకలని వీడు
వలిముల గుండె వసముల నిలిపి తెనుము
నిరుత నవ్వుల చేమంతి విరులు విరిసె
నాదప! పుష్పవహాసమ్ము లమర నమ్మ

మాంచాల: అప్పుడే ప్రభూ, మీరు నేను అంత సన్నిహితు రాలనైతే —

బాలుడు: మన అనుబంధం ఈనాటిది కాదుగా దేవీ!

మాంచాల: మీరు నన్ను అలా సంబోధిస్తే బాధపడటానికి నాకు మాత్రం మనస్సు లేదనుకున్నారా? (ప్రేమపూర్వకంగా) మాంచాలా! ఒక్కమారు 'నాథా!' అని పిలు హృదయభారం కొంత తగ్గుతుంది.

మాంచాల: (ముగ్ధమోహనంగా) నాథా!

బాలుడు: (ఆర్ద్రంగా) మాంచాలా! (హస్త కంకణాలను సవరిస్తూ) ఈ ఆభరణాలు కోమల హస్తాలకు ఎంతో అను యోగ్యంగా ఉన్నవి. మాంచాలా (చేయి గుండె కద్దు కుంటూ)

కన నొక మారు చిన్నగల, కట్టిన ముంగిట నూత్ని మొన్నడో
కనికర మింతలేని నను కొంచుటగా నెద నమ్మి తల్లిగా!
అంతము పూజచేతు వడకంబగు భక్తి; సతీవ్రతామణీ
నిను గన వచ్చినాడ, నవినీతుని ఏగతిగా క్షమింతువో?

మాంచాల: మనసార ప్రేమించి చేస్తాను.

బాలుడు: (దైన్యంతో) మాంచాలా!

మాంచాల: (ఆర్ద్రంగా) నాథా!

బాలుడు: ఈ జగత్తులో సత్యమేదో అసత్యమేదో! అంతా మాయ, మోసము — నటన. నిజ మబద్ధమనీ, అసత్యము సత్యమనీ భ్రమపడుతుంటాము.

# శ్రీ వావిలాల సోమయాజులు కృతులు

| | |
|---|---|
| కావ్యమాల | ఖండకావ్య సందోహము |
| [illegible] | |
| [illegible] | [illegible] నాటకము |
| వసంతసేన | మృచ్ఛకటిక స్వేచ్ఛానువాదము |
| [illegible] | [illegible] చారిత్రాత్మక నాటకము |
| [illegible] | పౌరాణిక రూపకము |
| [illegible] | సాంఘిక నాటకము |
| [illegible] | కథానిక గుచ్ఛము |
| [illegible] | [illegible] సాంఘిక [illegible] |
| [illegible] | [illegible] జీవిత కథ |
| [illegible] | సాంఘిక [illegible] |
| [illegible] | [illegible] |
| [illegible] | సాహితీ [illegible] |

సంక్షిప్త సాహిత్య భాషా చరిత్రలు, దక్షిణదేశీయాంధ్ర సాహిత్యము

[illegible] బౌద్ధ యుగమునాటి సాంఘిక [illegible]

తత్త్వవివేచన : దేవతలు, వివాహము, మృత్యువు, శబ్దము